# వేదాంతశాస్త్రము ఒకటి – ఆరవ మాడ్యుల్ – క్రమబద్ధతలో సాంకేతిక పదాలు

## చర్చా ప్రశ్నలు

1. ఈ పాఠములో మీకు బాగా నచ్చిన, లేక మీరు ముఖ్యముగా నేర్చుకొనిన విషయము ఏమిటి? మీకు ఎలాంటి ప్రశ్నలు ఉండినవి?

2. వేదాంతశాస్త్రములో లేని పారిభాషిక పదములు అనుదిన జీవితములో సంభాషణకు సహాయము చేయు మరియు ఆటంకము కలిగించు కనీసం ఒక ఉదాహరణ ఇవ్వండి.

3. "అనేక పదములు ఒక అంశమును వర్ణించగలవు" మరియు "ఒక అంశము అనేక పదములను వర్ణించకలదు"అను నియమములు లేఖనమును అర్థము చేసుకొనుటలో మరియు వ్యాఖ్యానించుటలో ఎలా సహాయం చేయగలవు?

4. బైబిలేతర భాషను ఉపయోగించుటను గురించి గొప్ప ఆజ్ఞ (మత్తయి 28:18-20) ఏమి సూచిస్తుంది?

5. బైబిలులోని మరియు బైబిలేతర భాష లేఖనమును గురించిన మన అవగాహనను ఎలా ప్రభావితము చేయగలదు?

6. ఒక వేదాంతశాస్త్ర విద్యార్థిగా, బైబిల్, వేదాంతశాస్త్రము మరియు పారిభాషిక పదములను గురించి నేర్చుకొనుచుండగా గర్వము అను పాపము నుండి మీరు ఎలా జాగ్రత్తపడగలరు?

7. వేదాంతశాస్త్ర పారిభాషిక పదములను అర్థము చేసుకొను విషయములో మీరు మునుపు ఎదుర్కొన్న అనుభవాలను వర్ణించండి. వాటితో మీరు ఎలా వ్యవహరించారు?

8. రోమా. 3:28లో పౌలు మరియు యాకోబు 2:24లో యాకోబు నీతి అను పదమును ఉపయోగించిన విధానము మధ్య తేడాను వివరించుట నీతి అను అంశమును అర్థం చేసుకొనుటలో మీకు ఎలా సహాయపడింది? ఇతరులకు చేయు పరిచర్యలో మీరు ఈ వివరణను ఎలా ఉపయోగించగలరు?

9. బైబిల్ లో లేని త్రిత్వము వంటి వేదాంతశాస్త్ర పదముల ఉపయోగమును గురించి మీరు ఏమి భావిస్తున్నారు?

10. "పవిత్రపరచబడి," "పవిత్రపరచబడుట," లేక "పరిశుద్ధ" అను మాటలను బైబిల్ ఉపయోగించు మూడు విధానముల పరిచర్య కొరకు ఎలాంటి అంతర్భావములు కలిగియున్నాయో వివరించండి (నిశ్చయ పవిత్రీకరణ, ప్రక్రియాత్మక పవిత్రీకరణ, మరియు రక్షణ లేకుండా పరిశుద్ధత).

**సమీక్ష వాక్యము: బైబిల్ పదములు మరియు బైబిలేతర భాష:** వేదాంతశాస్త్రములో పారిభాషిక పదములను ఉపయోగించుట మునుపు ఈ పదములను ఉపయోగించిన వేదాంతవేత్తలను గురించి అర్థము చేసుకొనుటలో, అలాగే మనం పరిచర్య చేయు మరియు సంభాషించు ఇతర విశ్వాసులతో మాట్లాడునప్పుడు సహాయపడుతుంది.

**సందర్భ పరిశీలన:** జోయెల్ మరియు అతని భార్య పెట్రిసియ ఒక ఊరిలో క్రొత్తగా స్థిరపడినప్పుడు, స్థానిక సంఘములో ఒకరు వారిని ఆహ్వానించారు. జోయెల్ మరియు పెట్రిసియ తమను గురించి తాము మంచివారిగాను ఆత్మీయులుగాను భావించుకునేవారు, కానీ వారు సువార్తలోని శుభవార్తను అర్థం చేసుకోలేకపోయారు. వారు మొదటిసారి వెళ్లినప్పుడు, సంఘములోని ప్రజలు బయట ప్రపంచములో ఉపయోగించని మాటలను మరియు పదములను ఉపయోగిస్తున్నారని వారు గమనించారు. ఆ పదములు మరియు మాటలలో చాలావరకు వారికి అర్థం కాలేదు. వారు కొంత అసౌకర్యముగా భావించి, మూడుసార్లు వెళ్లిన తరువాత మానేశారు. అదే నెలలో, మరొక దంపతులు ఆ సంఘానికి క్రొత్తగా వెళ్లారు. జిమ్ మరియు జేన్. వారికి కూడా అక్కడ ఉపయోగించిన పదాలు అర్థం కాలేదు. అయితే ఆ సమూహములో భాగము కావాలని వారు బలంగా తలంచారు. కాబట్టి, ప్రత్యేకమైన పదములను ఎప్పుడు ఎలా ఉపయోగించాలో నేర్చుకొని, ఆ సమూహములో భాగముగా భావించారు. చాలా సంవత్సరాల తరువాత, వారు నిజంగా క్రైస్తవులు కారని స్పష్టమైయ్యింది, కానీ సంఘములోని ప్రజల వలెనె వారు మాట్లాడుతున్నారు కాబట్టి వారు నిజమైన క్రైస్తవులు అనుకున్నారు.

**సమీక్ష ప్రశ్నలు:**

1. మీ సంఘము లేక డినామినేషన్ లో ఏ విశేషమైన లేక పారిభాషిక పదములు సామాన్యముగా ఉపయోగించబడతాయి? క్రమబద్ధ వేదాంతశాస్త్రములోని అధికారిక పారిభాషిక పదములను గురించి మాత్రమే ఆలోచించవద్దుగాని, సంఘములో మీరు

తరచుగా ఉపయోగించు పదములను గురించి, అవిశ్వాసులతో లేక మరొక వేదాంతశాస్త్ర సంప్రదాయమునకు చెందినవారితో మాట్లాడునప్పుడు వారు అర్థం చేసుకోలేరు కాబట్టి ఉపయోగించని పదములను గురించి కూడా ఆలోచించండి. సంఘ నేపథ్యములో సంక్లిష్ట ఆలోచనలు మరియు ఆచారములకు ప్రాతినిధ్యం వహించు పదములు మరియు మాటలను ఉపయోగించుట ద్వారా ప్రతి ఒక్కరు క్రమబద్ధ వేదాంతశాస్త్రమును అనుసరిస్తున్నారనే ఆలోచన ఉంది. మీ అధ్యయన సమూహము లేక సంఘ సమూహము ఉపయోగించు పదముల జాబితాను సిద్ధపరచండి.

2. మీ సంఘములో మీరు ఉపయోగించు విశేషమైన పదములను మరియు మాటలను విని విశ్వసించని సంఘ సందర్శకులు ఎలా స్పందిస్తారో ఆలోచించండి.

   ○ వారు భావనాత్మకముగా ఎలా స్పందిస్తారు?

   ○ వారు జ్ఞానయుక్తముగా ఎలా స్పందిస్తారు?

   ○ వారు ప్రవర్తనపరంగా ఎలా స్పందిస్తారు?

3. ఉత్తమమైన రీతిలో సంభాషించుటకు మీరు ఈ పదములు మరియు మాటలను (వ్యక్తిగతంగా లేక సంఘముగా) మార్చుకోవలసియున్నదా?

4. మీ అధ్యయన సమాజములో జోయెల్ మరియు పెట్రిసియ, జిమ్ మరియు జేన్ సందర్భములను చర్చించండి.

**క్రియా అభ్యాసములు**

1. భిన్నమైన వేదాంతశాస్త్ర సంప్రదాయమును అనుసరించు ఒక సంఘ కూడికకు హాజరుకండి. మీ సంఘములో అంత సుపరిచితము కాని వారు ఉపయోగించు పదములు మరియు మాటలను గమనించండి. వారు ఆ పదములను ఎలా ఉపయోగిస్తారు మరియు వాటిని ఉపయోగించుట ద్వారా ఏమి సాధిస్తారో గమనించండి. వాటి జాబితాను సిద్ధపరచి, వాటి అర్థం ఏమిటో వ్రాయుటకు ప్రయత్నించండి.